# దానంకు జన నీరాజనం

- అట్టహాసంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ నామినేషన్
- ఐదువేల మందితో భారీ ర్యాలీ
- గులాబీ వనంగా ఖైరతాబాద్




విజయ చిహ్నాన్ని చూపిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, చిత్రంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



గజమాలతో ఎమ్మెల్యే దానంను సత్కరిస్తున్న అభిమానులు

ఖైరతాబాద్/హిమాయత్‌నగర్, నవంబర్ 8 : ఖైరతాబాద్ గులాబీ జనసంద్రంగా మారింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ నామినేషన్ పర్వం పండువలా సాగింది. ఖైరతాబాద్, సోమాజిగూడ, హిమాయత్‌నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, నియోజకవర్గ నలుమూలల నుంచి సుమారు ఐదువేల మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై ఎమ్మెల్యే దానం వెన్నంటి నడిచారు. మహిళా కార్యకర్తలు దానంకు నీరాజనాలు పలికారు. ఆడపడుచులు బతుకమ్మ, బోనాలతో, రాముల్లమ్మ నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు.

**ర్యాలీని ప్రారంభించిన మంత్రి తలసాని, మేయర్ విజయలక్ష్మి**

ఖైరతాబాద్ బడా గణేశ్ చౌరస్తాలో ఎమ్మెల్యే దానం నాగేందర్ నామినేషన్ కోసం పార్టీ శ్రేణులు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ ర్యాలీని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్ రావు, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీలో సోమాజిగూడ, వెంకటేశ్వరకాలనీ, జూబ్లీహిల్స్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్లు వనం సంగీత యాదవ్, మన్నె కవిత, వెల్దండ వెంకటేశ్, మహాలక్ష్మి రమన్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఖాజా సూర్యనారాయణ, కృష్ణ యాదవ్, మహేశ్ యాదవ్, భారతి నాయక్, ఖైరతాబాద్, సోమాజిగూడ, వెంకటేశ్వరకాలనీ బీఆర్ఎస్ డివిజన్ల అధ్యక్షులు అరుణ్ కుమార్, ఎస్‌కె అహ్మద్, రాములు చౌహాన్, మహేందర్ బాబు, మహేశ్ యాదవ్, బాస్కర్ అశోక్, లక్ష్మణ్ యాదవ్, రాంరెడ్డి, నాగరాజు, ఆనంద్ గౌడ్, పాల్గొనగా, ఖైరతాబాద్ రైల్వే ట్రాక్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.

**గణేశుడికి మొక్కి...అమ్మవారిని పూజించి**

ఎమ్మెల్యే దానం నామినేషన్‌కు ముందు ఆనవాయితీగా ఖైరతాబాద్ బడా గణేశ్ ప్రాంగంలోని శ్రీ గణపతి దేవాలయాన్ని దర్శించుకున్నారు. సభా ప్రాంగణంలో స్థానిక సీనియర్ నాయకులు చౌదరి యాదయ్య యాదవ్ ఎమ్మెల్యేను సత్కరించారు. ఖైరతాబాద్ బీఆర్ఎస్ నాయకులు క్రేన్ సాయంతో భారీ గజమాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం స్థానిక మహంకాళి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ కోసం బయలుదేరి వెళ్లారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం సుభిక్షం ...**

బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లుగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించిందని ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బుధవారం హైదర్‌గూడలోని ఎంఏ ఫంక్షన్ హాల్‌లో హిమాయత్‌నగర్ బూత్‌స్థాయి ముఖ్య నాయకుల సమావేశం బీఆర్ఎస్ నాయకుడు రామన్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, కాంగ్రెస్, బీజేపీల చేతిలో అధికారం పెడితే రాష్ట్ర భవిష్యత్ అంధకారంగా మారే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాటం నరసింహ యాదవ్,బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, అశోక్‌కుమార్, ప్రభాకర్‌గౌడ్, నందు, కృష్ణయాదవ్, రాజేందర్‌కుమార్, గణేశ్, మహేశ్, జైస్వాల్, బింధ్యాజైస్వాల్, శ్రీనాథ్,శ్రీ కాంత్,మల్లేశ్,జక్కి, శేఖర్,శారద, కొండయ్య, అనీశ్, శ్రీహరి,అంబిక,పూజ పాల్గొన్నారు.



మహంకాళి అమ్మవారి దేవస్థానంలో పూజలు చేస్తున్న దానం నాగేందర్



ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళా విభాగం కార్యకర్తలు

## పూజలు చేసి.. నామినేషన్‌కు బయలుదేరి



విజయసంకేతం చూపిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్,నవంబర్ 8: ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి బంజారాహిల్స్ రోడ్ నెం 3లోని తన ఇంటినుంచి బయలుదేరానికి ముందు దానం నాగేందర్ సెంటిమెంట్‌గా తన భార్య అనితతో పాటు కుటుంబసభ్యులతో ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హిమాయత్‌నగర్‌లోని టీటీడీ శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో నామినేషన్ పత్రాలను ఉంచి పూజలు చేయించారు. పూజల అనంతరం నాంపల్లి దర్గాలో ప్రార్థనలు చేశారు.



వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల అనంతరం బయటకు వస్తున్న దానం నాగేందర్



ర్యాలీగా వస్తున్న కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేశ్, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ప్రసన్న రామ్మూర్తి

# ఇక సాఫీగా ప్రయాణం

- రూ.61.52 కోట్లతో రోడ్లు అభివృద్ధి
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఖైరతాబాద్, నవంబర్ 8 : గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఖైరతాబాద్ ప్రత్యేకత సంతరించుకున్నది. ఇక్కడ రాష్ట్ర పాలన, అధికార యంత్రాంగానికి కీలకంగా ఉంటుంది. గతంలో ఇక్కడ రోడ్లన్నీ గుంతలమయంగా, వర్షాలు వస్తే చెరువులను తలపించేవి. ఫలితంగా రోడ్లపై ప్రజలు తిరగలేని పరిస్థితి నెలకొంది. కాలనీల్లోనైతే కంకర తేలి అధ్వానంగా ఉండేవి. వర్షాకాలంలో బురద, ఎండా కాలంలో దుమ్ముతో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొన్నారు. గడిచిన ఐదేండ్లలో నియోజకవర్గం ప్రగతి వైపు అడుగులు వేసింది. ప్రతి కాలనీలో సీసీ, వీడీసీసీ, బీటీ రోడ్లు వచ్చాయి. కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయగా, ప్రజలకు ఇబ్బందులు తప్పాయి.



జూబ్లీహిల్స్‌లోని రాజీవ్ గాంధీ లేన్‌లోని నూతనంగా వేసిన రోడ్డు

**మారిన రూపు రేఖలు..**

నియోజకవర్గంలోని ఖైరతాబాద్, సోమాజిగూడ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, హిమాయత్‌నగర్‌లోని కాలనీల రూపు రేఖలు మారాయి. ప్రధాన రహదారులను సీఆర్ఎంపీ చేపట్టగా, కాలనీలు, ఇంటర్నల్ రోడ్లను జీహెచ్ఎంసీ చేపట్టింది. స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ చొరవతో 2018 నుంచి నేటి వరకు వందలాది కోట్లు వెచ్చించి వీడీసీసీ, సీసీ, బీటీ రోడ్లను వేశారు. బంజారాహిల్స్‌లోని రాజీవ్ గాంధీ లేన్, ఇందిరానగర్, జూబ్లీహిల్స్ వార్డు నం. 95, కమలాపురి కాలనీల్లో వీడీసీసీ రోడ్లు నిర్మించారు. అనేక కాలనీల దశ మారింది. ఒక్క ఖైరతాబాద్‌లోని ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్, బీజేఆర్‌నగర్, మహాభారత్‌నగర్, సోమాజిగూడలోని అమీర్‌పేట్ మార్కెట్ రోడ్డు, పోచమ్మబస్తీ, జాఫర్ అలీ బాగ్ తదితర ప్రాంతాల్లో సుమారు 227 రోడ్ల పనులకు గాను, రూ.61.52 కోట్లు వెచ్చించారు.

## నిమ్స్‌లో రేడియాలజీ దినోత్సవం

ఖైరతాబాద్, నవంబర్ 8 : అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని నిమ్స్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్స్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రేడియాలజీ విభాగం సేవలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ డాక్టర్ లీజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్, రేడియాలజీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్మూర్తి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ కృష్ణా రెడ్డి, లక్ష్మీ భాస్కర్, అనుసంధాన అధికారి డాక్టర్ మార్త రమేశ్, పౌర సంబంధాల అధికారి సత్యగౌడ్, నిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ దాక్షాయిని, ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రవణ్, నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి కళాశాల ప్రిన్సిపాల్, రేడియేషన్ సేఫ్టీ అధికారి శిరందాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీని ప్రారంభిస్తున్న డైరెక్టర్ డాక్టర్ బీరప్ప